స్టేషన్‌ఘన్‌పూర్ : ఇప్పగూడెం చింతగట్టులో సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు

నర్మెట : అమ్మాపురంలో కంకవనాన్ని గద్దెలపైకి తీసుకొస్తున్న కోయ పూజారులు

తరిగొప్పుల : బొత్తలపర్రెలో కంకవనం వద్ద కోయ పూజారులు, ఉత్సవ కమిటీ సభ్యులు

జఫర్‌గఢ్‌లో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

గద్దెపైకి చేరిన సారలమ్మ

- భక్తుల జయజయ ధ్వానాలతో అమ్మవారికి పూజలు
- నేడు కొలువు తీరనున్న సమ్మక్క తల్లి
- వైభవంగా వనదేవతల జాతరలు షురూ..

చిల్పూరు : లింగంపల్లిలో డప్పుచప్పుళ్ల మధ్య సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు

స్టేషన్‌ఘన్‌పూర్ : తాటికొండ శివారు మల్లన్నగండి వద్ద గిరిజన పూజారులు, భక్తులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 21 : ఆదివాసీల ఆరాధ్యదైవాలైన సమ్మక్క, సారలమ్మ జాతరలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తుల జయజయధ్వానాల మ ధ్య తొలిరోజు బుధవారం సారలమ్మ గద్దెపై కొలువుతీరింది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలో జరిగే ఇప్పగూడెం చింతగట్టు జాతరకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. సారలమ్మ తల్లి సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో గద్దెపైకి చేరింది. ఉత్సవ కమిటీ సభ్యులు లింగనబోయిన వెంకటేశ్వర్లు, కుంట మల్లేశం, మందపురం బాష, కోయ పూజారి వెంకటేశ్వర్లు పోలీసు బందోబస్తు మధ్య అమ్మవారిని గద్దెపైకి తీసుకొచ్చారు. వనదేవతను తీసుకొస్తుండగా చూసి తరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. గురువారం సాయంత్రం సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఉత్సవ కమిటీ బాధ్యులు శిరీష్‌రెడ్డి, జాత ర మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, రైతుబంధు సమితి సభ్యుడు తోట వెంకన్న, ఎంపీటీసీ గండి విజయలక్ష్మి, పల్లె రవి, బొంకూరి దయాకర్, మంద రాజు, సట్ల సురేశ్, పాలకుర్తి ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, సిబ్బంది రమేశ్, అశోక్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు. మరోవైపు తాటికొండ శివారు మల్లన్నగండి వద్ద వనదేవతల జాతర వైభవంగా ప్రారంభమైంది. వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొలువు దీరిన సారలమ్మ

చిల్పూరు : మండలంలోని లింగంపల్లి, శ్రీపతిపల్లి, ఫత్తేపూర్, చిల్పూరులో వనదేవతల జాతరలు బుధవా రం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా గిరిజన పూజారులు సారలమ్మను గద్దెపైకి చేర్చారు. అంతకు ముందు అడవికి వెళ్లిన ఉత్సవకమిటీ సభ్యులు, పూజారులు అమ్మవారికి కంకవనం తెచ్చారు. అనంతరం డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారిని గద్దెపైకి చేర్చారు. గురువారం సమ్మక్క తల్లి వస్తుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాల రాజు, కండ్లకోల బాల రాజు, లింగంపల్లి జాతర కమిటీ చైర్మన్ బొల్లం రాజ్‌కుమార్, శ్రీపతిపల్లి జాతర కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, వైస్ చైర్మన్లు తోట శ్రీనివాస్, పుట్ట రాజు, వెంకటేశ్వర్లు, ఈవో చిందం వంశీ, సీనియర్ అసిస్టెంట్ రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ రావు, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు వినయ్‌కుమార్, రఘుపతి, శ్రావణ్‌కుమార్, ఆపరాదపు రాజు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు గనగోని రమేశ్‌గౌడ్, మాచర్ల ప్రవీణ్‌కుమార్‌గౌడ్, పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : జఫర్‌గఢ్‌లోని సమ్మక్క బండ వద్ద వెలిసిన వనదేవతలకు బుధవారం గ్రామస్తులు మొక్కులు చెల్లించారు. పడమటి(బయ్యన్న) గుట్ట కింది భాగంలో సమ్మక్క, సారలమ్మ తల్లుల వి గ్రహాలు కొన్నేళ్ల క్రితం వెలుగు చూశాయి. అమ్మవార్లు వెలిసిన స్థలాన్ని సమ్మక్క బండ అని పిలుస్తున్నారు. కొన్నేళ్లుగా పూజలు జరగని నేపథ్యంలో వనదేవతల జాతరను గ్రామానికి చెందిన కుల్లా చెన్నయ్య కుటుంబ సభ్యులు సొంత ఖర్చులతో చేపట్టారు. విగ్రహాలను పునఃప్రతిష్ఠించడంతో గ్రా మస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. రెండేళ్లకోసారి జాతరను నిర్వహించేలా కృషి చేద్దామని స్థానికులు తీర్మానించారు.

అమ్మాపురంలో మొక్కులు

నర్మెట : మండలంలోని అమ్మాపురంలో ఆదివాసీ గిరిజనుల సంప్రదాయం ప్రకారం బుధవారం వనదేవతల జాతర ప్రారంభమైంది. ఉదయం అడవిలోని కంకవనాన్ని శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల మధ్య గిరిజన పూజారులు రాజమ్మ, శైలజ అమ్మవారి గద్దెపైకి చేర్చారు. సాయంత్రం సారలమ్మను భక్తి శ్రద్ధలతో తీసుకొస్తుండగా మహిళలు బిందెలతో నీళ్లారబోసి మొక్కులు చెల్లించారు. భక్తులు తమ ఎత్తు బంగారం, పసుపు కుంకుమ, కొబ్బరికాయలు సమర్పించి పూజలు చేశారు. నేడు సమ్మక్క గద్దెపైకి చేర్చేలా ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు. మరోవైపు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మాపురానికి తరలివస్తున్నారు.

అబద్ధాలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్

- ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ఏడాదిలోనే నవ్వుల పాలవడం ఖాయం
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 21 : ఆచరణకు నోచని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది లోపే ప్రజల ముందు నవ్వులపాలవుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలిచ్చిన ఆ పార్టీ నేతలు నిధుల కొరత పేర కాలం వెల్లబుచ్చుతున్నారని విమర్శించారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక వనరులను అంచనా వేయకుండా అధికారమే లక్ష్యంగా ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల్లో కేవలం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, దవాఖానల్లో రూ.10 లక్షల విలువైన ఉచిత వైద్యం మాత్రమే నెరవేర్చారని తెలిపారు. రైతుభరోసాలో ఎకరాకు రూ.15 వేలు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ ఇస్తామని చెప్పారని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు దాటినా నేటికీ నెరవేర్చలేదన్నారు. వరినాట్లు పూర్తి కావస్తున్నా ఇంకా రైతుబంధు నిధులు అత్యధిక రైతులకు అందలేదని శ్రీహరి వివరించారు. తెల్లరేషన్ కార్డున్న వారికి రూ.500కే వంట గ్యాస్ సిలండర్, ఫిబ్రవరి నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేద మహిళకు నెలకు రూ.2500, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వీటి అమలుకు ఇంకా విధివిధానాలు రూపొందించలేదని ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీలకు దళితబంధు తరహాలో రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్‌లో ఒక్కపైసా కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. దళితులకు అంబేద్కర్ అభయహస్తం పేరుతో, యువతకు యువ వికాసం పేరుతో, బీసీలకు బీసీ సబ్‌ప్లాన్ పేరుతో ఇలా అనేక హామీలిచ్చి అన్నివర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక సరిగా కరెంటు రావడంలేదని, సాగునీరు అందడం లేదన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ఆయన వివరించారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రజల హక్కులను కాపాడుతుందని, కృష్ణా, గోదావరి నదీ జలాల వాటాను దక్కించుకునేందుకు పోరాడుతుందన్నారు.

లోకసభ ఎన్నికల్లో లబ్ధి కోసమే..

ఆరు గ్యారెంటీలను చూపుతున్న కాంగ్రెస్ నేతలు వచ్చే లోకసభ ఎన్నికల్లో మరోసారి ప్రజలను మభ్యపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ఆరు గ్యారెంటీలకు నిధులు కేటాయించకుండా, వీటికి సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామని చెబుతూ ఆరు నెలలు గడుపుతారన్నారు. మరో వారం రోజుల్లో లోకసభ ఎన్నికలకు షెడ్యూల్ రానున్నదని, అప్పుడే ఏ ఒక్క హామీని నెరవేర్చరన్నారు. హామీల అమలుపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే బీఆర్ఎస్ ఎదురు దాడి చేస్తున్నదని కాంగ్రెస్ ఆరోపించడం సరికాదన్నారు.

బీజేపీకి సిగ్గుండాలి..

బీఆర్ఎస్‌కు లక్ష ఓట్లమెజార్టీ వస్తే, నాలుగు వేల ఓట్లు రాని బీజేపీ నాయకులు మా పార్టీని విమర్శించడానికి కాస్తంతైనా సిగ్గుండాలని కడియం శ్రీహరి దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని బీజేపీ నేతలు, పదవులకు రాజీనామా చేయని వారు ఏ ముఖం పెట్టుకుని ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో పదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఎన్ని నిధులు తెచ్చారు, ఎన్ని ప్రాజెక్టులు ఇచ్చారు, ఎన్ని యూనివర్సిటీలు తెచ్చారో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ బండి సంజయ్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు ఉక్కు ఫ్యాక్టరీ తెచ్చారా, కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ తెచ్చారా, తెలంగాణలో ఏం ఒరగబెట్టారని రథయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పెట్రేగి మాట్లాడుతున్నారని, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినన్ని విద్యాలయాలు తెలంగాణకు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకున్న బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37 శాతం ఓట్లు సాధించి 39 సీట్లు బీఆర్ఎస్ గెలిచిందన్నారు. 18 శాతం ఓట్లతో 8 సీట్లు సాధించిన మీతో పొత్తు పెట్టుకునే గతి మా పార్టీకి లేదన్నారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌లోనే ఉంటా..

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, నేడు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలో ఉంటారని, ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతుంటాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ రేపు అధికార పక్షంగా మారుతుందని, ఏదిఏమైనా తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. నియోజవర్గంలో అనేక సమస్యలు పేరుకపోయాయని, ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీల అమలుకు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్‌లోనే ఉంటూ నియోజవవర్గ అభివృద్ధి కోసం మంత్రులను, అవసరమైతే సీఎంను కలుస్తానని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా నియోజవర్గ అభివృద్ధికి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు సహకరించాలన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ, తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మన్‌సాన్‌పల్లిలో సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు

మన్‌సాన్‌పల్లిలో ఘనంగా పూజలు

బచ్చన్నపేట : మండలంలోని మన్‌సాన్‌పల్లిలో బుధవారం స మ్మక్క, సారలమ్మ జాతర ప్రారంభమైంది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం వద్ద గి రిజన పూజారులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. సాయంత్రం సా రలమ్మ ఆగమనంతో భక్తులు పులకించిపోయారు. డప్పుచప్పు ళ్లు, డీజేల పాటలు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పలు గ్రామాల నుం చి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మన్‌సాన్‌పల్లి జనసంద్రమైంది. అనంతరం అమ్మవారికి మొ క్కులు చెల్లించారు. మరోవైపు గురువారం సమ్మక్క తల్లికి గద్దెకు చేరుకుంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. వేడుకల్లో ఉత్సవ కమి టీ సభ్యులు గాడిచర్ల కృ ష్ణమూర్తి, దేశేటి శ్రీశైలం, శ్రీకాంత్, నర్సింహులు, ఉ పేందర్, శ్రీకాంత్, గ్రా మ పెద్దలు గీస సందీప్, పంజా ల శ్రీధర్, పొన్నం యాదగిరి, జంగి టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలకు భక్తుల మొక్కులు

తరిగొప్పుల : మండలంలోని బొత్తలపర్రె, బొంతగట్టునాగారంలో వెలిసిన వనదేవతలకు బుధవారం భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుల్ల మధ్య కోయ పూజారులు కంకవనం నుంచి సారలమ్మతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజును తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. అనంతరం ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చెర్మన్ సభావత్ రాజు, ఉపాధ్యక్షుడు నాం శ్రీనివాస్, ఎంపీటీసీ భూక్యా జాంలాల్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు భూక్యా కమల, ఇరుమల్ల బాలమణి, నాయకులు భూక్యా రవి, ఇరుమల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క గద్దె వద్ద మొక్కు చెల్లిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వనదేవతలకు ఎమ్మెల్యే 'పల్లా' పూజలు

జనగామ, ఫిబ్రవరి 21 (నమస్తేతెలంగాణ) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం పూజలు చేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475
NTW-000

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

CHANGE OF NAME

I, the under signed BOPPISHETTI SULOCHANA (New Name) previously called BOBBISHETTI SULOCHANA (Old Name) and Residing at Flat No. C4, Ganesh Apartments, KLN Reddy Colony, Hanamkonda, Hanumakonda District-506001 T.S, India., and solembly declare.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వంశీకి నగదు బహుమతి ఇస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

నర్మెట, ఫిబ్రవరి 21: జనగామలోని ధర్మకంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో నర్మెట మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆరె వంశీ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తద్వారా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యాడని ప్రిన్సిపాల్ టీ శరత్‌కుమార్ తెలిపారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వంశీకి ప్రశంసాపత్రంతోపాటు రూ.1500 నగదు ప్రోత్సాహాన్ని అందించారు. తనవంతుగా రూ.వెయ్యి అందించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 24న జరిగే రాష్ట్రస్థాయి పోటీలో వంశీ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు వైస్ ప్రిన్సిపాల్ సదానందం, ఉపాధ్యాయులు కే యాకాంతం, సౌజన్య ప్రియ, రాజు, ఐలన్న, మానిక విద్యార్థి వంశీని అభినందించారు.

స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాఠశాలలో స్వయంపాలన

బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని వాణి ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు ప్రతిభ చూపిన కామిడి వర్షిణి, కే బబిత, రాయగిరి లక్ష్మీప్రసన్న, రీనాబేగంతో పాటు ప్రైమరీ విభాగంలో జీ వర్షిత, పీ మధుప్రియ, కే అభిరానందన్, ప్రీ ప్రైమరీలో శ్రీవల్లి, జ్యోతివైష్ణవి బహుమతులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత అభినందించారు. న్యాయ నిర్ణేతలుగా గౌస్, బాబు, ప్రవీణ్ వ్యవహరించారు.

మడలేశ్వరస్వామికి జలాధివాసం

జలాధివాసం నిర్వహించేందుకు వెళ్తున్న రజకులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 : రజకుల ఆరాధ్య దైవమైన మడలేశ్వరస్వామి ఉత్సవాలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి బిందెలతో నీళ్లు తెచ్చి అభిషేకం చేశారు. తొలి రోజు జలాధివాసం, ధాన్యాదివాసం నిర్వహించారు. 22న హోమాలు, విగ్రహప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, 23న పోచమ్మకు బోనాలు, 24న మడలేశ్వరస్వామి కల్యాణం, బోనాలు, 25న బలి ప్రదానంతో ఉత్సవాలు ముగుస్తాయని కుల పెద్దలు వెల్లడించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి


పాఠశాలకు వస్తువులను అందిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 21 : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని సాధించాలని కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ బాధ్యులు అన్నారు. తాము ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఉద్యోగాలు సాధించామన్నారు. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ పాఠశాలను అసోసియేషన్ బాధ్యులు సందర్శించి రెండు డూమ్ లైట్లు, ఆరు ఫ్యాన్లు, రెండు కూలర్లు, షటిల్ బ్యాట్లు అందించారు. క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. 2024లో పరీక్షలు రాసే విద్యార్థులకు సామగ్రి అందిస్తామని, టెన్త్‌లో 10 జీపీఏ సాధించిన వారికి రూ. 2016 చొప్పున ఇస్తామని తెలిపారు. హెచ్ఎంలు ధరావత్ రాజు, కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేలోత్ రవి, వరంగల్ రీజినల్ సెక్రటరీలు విక్రమ్ రాజ్, ప్రసాద్, సభ్యులు రమేశ్, సుందర్, విక్రాంత్, శ్రావణ్, సాయిప్రసాద్, చారి, బాలకిషన్, వాసు, భార్గవ్, శ్రీనివాస్, మోతీలాల్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్సై

పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

దేవరుప్పుల, ఫిబ్రవరి 21 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించడంతోపాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై చెన్నకేశవులు అన్నారు. మేడారం జాతర నేపథ్యంలో వరంగల్ సీపీ అంబర్‌కిశోర్‌ఝా ఆదేశాల మేరకు పోలీసు శాఖ ట్రాఫిక్ రూల్స్‌పై మండల కేంద్రంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఎస్సై చెన్నకేశవులు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపొద్దన్నారు. మేడారం వెళ్లే వాహనదారులకు సహకారం అందించాలని ఆయన కోరారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

దేవరుప్పుల, ఫిబ్రవరి 21 : మండలంలోని కోలుకొండకు చెందిన కల్లు గీత కార్మికుడు భాషంపల్లి రాములుగౌడ్ బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితుడిని చికిత్సకోసం జనగామలోని ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు రామ్మూర్తి మాట్లాడుతూ బాధితుడిని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు

గ్రామాభివృద్ధికి సహకరించాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 21: గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్ అన్నారు. మండల కేంద్రంలోని 10వ వార్డులో రూ.5లక్షలతో నిర్మించతలపెట్టిన డ్రైనేజీ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, మురుగునీరు రోడ్డుపైకి రావడంతో అపరిశుభ్రత నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కొలుపుల రవి, కొన్నె సతీశ్, ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, తాటి భాస్కర్, ఓనమాల రాంబాబు, రాజు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ

నాగరాజు, జంపయ్య

రఘునాథపల్లి ఫిబ్రవరి 21 : టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిదురాల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా టేకులపల్లి జంపయ్య, ఉపాధ్యక్షులుగా ఏ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా పవన్‌కుమార్, నర్సింహులు, విజయ, వినోద, వెంకటేశ్వర్లు, చక్రధర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టి డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి : కలెక్టర్

జనగామరూరల్, ఫిబ్రవరి 21 : యాసంగి సీజన్‌లో దిగుబడిగా వచ్చిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి తరలించడంలో లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య పౌరసరఫరాల అధికారులు, రైస్‌మిల్లర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, అధికారులు, రైస్‌మిల్లర్లతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. శివలింగయ్య మాట్లా డుతూ యాసంగి సీజన్‌లో జిల్లాలో 1,43,351 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్‌కు తరలించామ న్